17 . 11. 2025
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ
సంపుటి :07 సంచిక : 168 , పేజీలు : 12 వెల:రూ.5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH
తెలుగు దిన పత్రిక
www.velthuru.com
velthuru Newspaper



హైదరాబాద్ పర్యటనకు విచ్చేసిన భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ గౌరవార్థం రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారిచ్చిన తేనీటి విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఉప రాష్ట్రపతిని సత్కరించారు. గవర్నర్ రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన ఈ విందులో ముఖ్యమంత్రితో పాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి , రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, పాల్గొన్నారు.

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 16:**



- కూకట్ పల్లిలో కాపు కులస్తుల 'కార్తీక వన భోజనాల' కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల తరువాత ముస్లింలకు కొమ్ముకాసే దుస్థితి
- జూబ్లీహిల్స్ ఫలితాల తరువాత హిందువుల్లో కసి పెరిగింది
- హిందువులంతా ఓటు బ్యాంకుగా మారాల్సిందే
- ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఇతర మతాల్లో చేరిన హిందువులారా ఘర్ వాపసీ రండి
- మీకోసం హిందూ ధర్మ రక్షణ ద్వారాలు తెరిచే ఉన్నాయి
- మతాలను మార్చుకుంటే దేవుళ్లను మోసం చేసినట్లే
- హిందూ సనాతన ధర్మం గొప్పది..... హిందువుగా పుట్టడం మనందరికీ గర్వకారణం
- అన్ని కులాలు తమ సామాజికవర్గ సంక్షేమానికి పాటుపడుతూ హిందూ ధర్మం కోసం పనిచేయాలి
- హిందూ సనాతన ధర్మ రక్షణే నా లక్ష్యం
- పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ ప్రచారం వల్ల ఇతర మతాల్లో చేరిన హిందువుల్లో పునరాలోచన వస్తోంది
- వనభోజనాలు నిర్వహిస్తున్న అన్ని కులాల సభ్యులకు అభినందనలు
- పేదలను ఆదుకోవాలి. అన్ని కులాలు హిందు సనాతన ధర్మ రక్షణకు పాటుపడాలి
- మోసపోయి ఇతర మతాల్లో చేరిన హిందువులారా మిమ్ముల్ని ఆదుకునే బాధ్యత మాది



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 16:**

# తెలంగాణ రాష్ట్రానికి ఫోర్త్ వండర్‌గా రామోజీఫిల్మ్‌సిటీ

- ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు జయంతి
- హైదరాబాద్‌లో రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం
- ఏడు రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి పురస్కారాలు
- హాజరైన ఉపరాష్ట్రపతి, కేంద్రమంత్రులు, తెలుగు రాష్ట్రాల సీఎంలు
- తెలుగు సినిమా ఎదుగుదలలో ఆర్ఎఫ్‌సీ పాత్రను కొనియాడిన ముఖ్యమంత్రి
- ఈనాడు, ఈటీవీ తెలుగు ప్రజల జీవితంలో భాగమయ్యాయని వ్యాఖ్య
- రామోజీ ఆశయాలను కొనసాగిస్తున్న కుటుంబాన్ని అభినందించిన రేవంత్





**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 16:** తెలంగాణ రాష్ట్రానికి ఫోర్త్ వండర్‌గా రామోజీఫిల్మ్‌సిటీ నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణకు గర్వకారణంగా నిలిచాయని పేర్కొన్నారు. ఆదివారం రామోజీ ఎక్స్‌లెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం

## నమ్మిన సిద్ధాంతం కోసం దేనినైనా వదులుకునే తత్వం ఆయనది

- రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న చంద్రబాబు
- ప్రజల పక్షాన నిలిచిన గొప్ప యోధుడు రామోజీ అని ప్రశంస
- ప్రతిపక్షం బలహీనంగా ఉన్నప్పుడు ఆయనే ఆ పాత్ర పోషించారని వెల్లడి
- నమ్మిన విలువల కోసం చివరి శ్వాస వరకు పోరాడారన్న ముఖ్యమంత్రి
- రామోజీ స్ఫూర్తితో తెలుగు భాష పరిరక్షణకు కృషి చేస్తానని హామీ
- వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి అవార్డుల ప్రదానం





రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు, అక్షర యోధుడు స్వర్గీయ రామోజీరావు.. ప్రజల పక్షాన నిలిచి పోరాడిన ఒక గొప్ప యోధుడని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. హైదరాబాద్‌లో ఆదివారం ఘనంగా జరిగిన 'రామోజీ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవం-2025'

# సామాజిక రుగ్మతలపై చైతన్యం - రచనలకు అద్భుత స్పందన

- తదుపరి కార్యచరణపై మంత్రి జూపల్లి సమీక్ష
- ఎంపిక ప్రక్రియ వేగవంతం - పారదర్శకంగా చేయాలని ఆదేశాలు

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 16:**



సామాజిక రుగ్మతలను రూపుమాపి, ప్రజల్లో పరివర్తన తీసుకొచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం 'ప్రభాత భేరి' పేరిట చేపట్టిన వినూత్న ప్రయత్నానికి అపూర్వ స్పందన లభించింది. సామాజిక రుగ్మతలపై ప్రజల్లో చైతన్యం, అవగాహన

# ఎఐ యుగంలో పెరుగుతున్న అపనమ్మకాల నడుమ పత్రికా విశ్వసనీయత కాపాడటం మనందరి బాధ్యత

- మానవ మేధస్సును ఏ కృత్రిమ మేధస్సూ భర్తీ చేయలేదు - పీసీఐ చైర్‌పర్సన్

**వెలుతురు 16 నవంబర్ 2025 పీఐబీ, న్యూఢిల్లీ:** దేశ ప్రజల కోసం పత్రిక కళ్లూ - చెవుల్లా పనిచేస్తుందని, అపనమ్మకాల పెరుగుతున్న వాతావరణంలో పత్రికా విశ్వసనీయతను కాపాడటం అత్యంత ముఖ్యమని నేషనల్ ప్రెస్ డే సందర్భంగా నేషనల్ మీడియా సెంటర్, న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పత్రికా మండలి అధ్యక్షురాలు న్యాయమూర్తి (విరమణ) రంజనా ప్రకాశ్ దేశాయి తెలిపారు. ఈ సంవత్సరానికి నిర్ణయించిన



"ఎదురెదురైన అపనమ్మకాల మధ్య పత్రికా విశ్వసనీయతను కాపాడడం" అనే థీమ్‌పై

## టోక్యో డెఫ్లింపిక్స్ 2025 షూటింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన
# ధనుష్ శ్రీకాంత్‌కు కోటి 20 లక్షల రూపాయల ప్రోత్సాహం

**జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లను పెంచే యోచన చేస్తాము**

**హన్మకొండలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ని ప్రారంభించిన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**





**హన్మకొండ వెలుతురు నవంబర్ 16:** టోక్యో డెఫ్లింపిక్స్ 2025 లో గోల్డ్ మెడల్ సాధించిన ధనుష్ శ్రీకాంత్ కు శుభాకాంక్షలు తెలుపుతూ స్పోర్ట్స్ పాలసీ లో భాగంగా షూటర్ ధనుష్ కు ప్రభుత్వం తరుపున 1కోటి 20 లక్షల రూపాయల ప్రోత్సాహం అందచేస్తామని

# ఏపీ అభివృద్ధి అంతా డొల్ల... చంద్రబాబు విజన్ ఇదేనా?

- ఏపీ ప్రభుత్వ ఆర్థిక విధానాలపై వైసీపీ అధినేత జగన్ విమర్శ
- పెరుగుతున్న అప్పులు, పడిపోతున్న మూలధన వ్యయంపై ఆందోళన
- రెండంకెల అభివృద్ధి అబద్ధం, పన్నుల వసూళ్లు నిరాశాజనకం అన్న జగన్
- జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు కేవలం 2.85 శాతం పెరిగాయని వెల్లడి
- కొద్ది కాలంలోనే రూ.2.06 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణ



# చాయ్‌వాలా ప్రధాని అయ్యాడంటే కారణం అదే

- ప్రధాని మోదీపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు
- భారత్‌ను ప్రపంచంలో నంబర్ 1 చేయాలని మోదీ కృషి చేస్తున్నారు
- సీజేఐ జస్టిస్ గవాయ్ గొప్ప వ్యక్తి అని కొనియాడిన సీఎం
- సమాన ఓటు హక్కు అంబేద్కర్ ఇచ్చిన వరం అని వెల్లడి
- 2047 నాటికి భారతీయులు ఉన్నత స్థాయికి చేరతారని ధీమా
- రాజ్యాంగంపై సదస్సులో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**అమరావతి, వెలుతురు నవంబర్ 16:**



ఒకప్పుడు చాయ్‌వాలాగా జీవితం ప్రారంభించిన నరేంద్ర మోదీ ఈరోజు దేశానికి ప్రధానమంత్రి కాగలిగారంటే అందుకు కారణం భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాలేనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశాన్ని ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు ప్రధాని మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్

## జిన్నింగ్ మిల్లర్ల సమస్యలపై
# సానుకూల నిర్ణయం తీసుకోవాలి

- జిన్నింగ్ మిల్లర్ల సమస్యలపై కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కార్యాలయ అధికారులతో మాట్లాడిన మంత్రి తుమ్మల
- జిన్నింగ్ మిల్లర్ల సమస్యలపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజప్తి
- సమ్మె నిర్ణయాన్ని విరమించుకోవాలని జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులను కోరిన మంత్రి తుమ్మల
- ప్రభుత్వం తరపున అన్ని సహాయ, సహకారాలు అందిస్తామని వెల్లడి



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 16:** సీసీఐ వారు తీసుకొచ్చిన నిబంధనలు తమకు నష్టాలు కలిగించే విధంగా ఉన్నాయని, జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు నేటి నుంచి పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తామని అల్టిమేటం జారీ చేసిన నేపథ్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిన్నింగ్ మిల్లర్ల సమస్యలపై కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ గారి కార్యాలయ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రిగారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన L1,L2 నిబంధనలతో జిన్నింగ్ మిల్లర్లు పడుతున్న ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వ అధికారుల దృష్టికి మరోసా తీసుకెళ్లి, వాటని పరిష్కరించేవిధంగా కృషి చేయాలని వ్యవసాయశాఖ సెక్రటరీ గారిని మంత్రి కోరారు. సీసీఐ వారు తీసుకొచ్చిన L1,L2 నిబంధనలతో రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లర్లు నష్టపోతున్నారని, అలాగే అన్ని జిన్నింగ్ మిల్లులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సీసీఐ వారు విధించిన ఎకరానికి 7 క్వింటాళ్ల పరిమితిని కూడా

## ఎఐ యుగంలో పెరుగుతున్న అపనమ్మకాల నడుమ పత్రికా విశ్వసనీయత కాపాడటం మనందరి బాధ్యత

మాట్లాడుతూ ఆమొఖచ్చితత్వానికి ప్రాముఖ్యత ఇవ్వాలని పీటీఐ సీఈవో విజ్ఞప్తి కార్యక్రమంలో కీలక ప్రసంగం చేసిన పీటీఐ సీఈవో విజయ్ జోషి మాట్లాడుతూ సమాజాన్ని వేధిస్తున్న "ఇన్ఫోడెమిక్" పరిస్థితి నుంచి బయటపడటానికి సంప్రదాయ మీడియా వేగాన్ని కాకుండా నిజ నిర్ధారణకు ప్రాముఖ్యత ఇవ్వాలని, డిజిటల్ మీడియాలో ఎఐ ఆల్గోరిథంలు సృష్టించే సమాచార ప్రవాహం కూడా ఖచ్చితత్వాన్ని ఆధారంగా చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి కేంద్ర సమాచార , ప్రసార, రైల్వేలు, ఎలక్ట్రానిక్స్ , ఐటి శాఖల మంత్రి అశ్విని వైష్ణవ, సమాచార , ప్రసార శాఖ రాష్ట్రమంత్రి డా. ఎల్. మురుగన్, ఐబీ కార్యదర్శి సంజయ్ జాజు, పీసీఐ కార్యదర్శి శుభ గుప్తా హాజరయ్యారు.

## నమ్మిన సిద్ధాంతం కోసం దేనినైనా వదులుకునే తత్వం ఆయనది

కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నమ్మిన సిద్ధాంతం కోసం, విలువల కోసం చివరి శ్వాస వరకు పోరాడిన రామోజీరావు సేవలు చిరస్మరణీయమని చంద్రబాబు పేర్కొన్నారు. ఆయన ఏర్పాటు చేసిన వ్యవస్థలు శాశ్వతంగా నిలిచి ఉంటాయని, ఆయన స్ఫూర్తి ఎందరికో ఆదర్శమని అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "అక్షర యోధుడు రామోజీరావుకు నా ఘన నివాళులు. ఆయన సేవలను ఎప్పటికీ మర్చిపోలేం. సమాజంలో ప్రతిపక్షం బలహీనంగా ఉన్నప్పుడు, ఆ లోటును రామోజీరావే తన పత్రిక ద్వారా భర్తీ చేసేవారు. ప్రభుత్వాల లోపాలను ఎత్తిచూపుతూ, ప్రజల గొంతుకగా నిలిచారు. ఆయన కేవలం ఒక మీడియా అధినేత మాత్రమే కాదు, సామాజిక బాధ్యత కలిగిన ఒక మార్గదర్శకుడు" అని ప్రశంసించారు. రామోజీరావు తన జీవితంలో ఉన్నతమైన విలువలకు కట్టుబడి ఉన్నారని చంద్రబాబు తెలిపారు. "నమ్మిన సిద్ధాంతం కోసం దేనినైనా వదులుకునే తత్వం ఆయనది. ఈనాడు పత్రికను కేవలం వార్తలకే పరిమితం చేయకుండా, ప్రజలను సమాజ సేవలో భాగస్వాములను చేశారు. ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, తన సొంత డబ్బుతో బాధితులను ఆదుకోవడానికి ముందుకు వచ్చేవారు. ఆయన ఒక్క పిలుపు ఇస్తే చాలు, ప్రజలు వెల్లువెత్తేవారు. ఆయనపై ప్రజలకు అంతటి నమ్మకం ఉండేది" అని చంద్రబాబు వివరించారు. రామోజీరావుకు తెలుగు భాషపై ఉన్న మమకారాన్ని ఈ సందర్భంగా చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. రామోజీరావు స్ఫూర్తితో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలుగు భాష పరిరక్షణకు, దాని అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. "ఒక సీఎంగా తెలుగు భాషను కాపాడేందుకు ఏమైనా చేస్తాను. రామోజీరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిపైనా ఉంది" అని ఆయన స్పష్టం చేశారు. జర్నలిజం, గ్రామీణాభివృద్ధి, మానవ సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కళ–సంస్కృతి, మహిళా సాధికారత, యూత్ ఐకాన్ వంటి ఏడు విభాగాల్లో ఈ రామోజీ ఎక్సలెన్స్ అవార్డులను ప్రదానం చేశారు. రామోజీరావు ఆదర్శాలను, ఆయన సేవా దృక్పథాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ అవార్డులను ఏర్పాటు చేసినట్లు రామోజీ గ్రూప్ సంస్థల ప్రతినిధులు తెలిపారు.

## సామాజిక రుగ్మతలపై చైతన్యం - రచనలకు అద్భుత స్పందన

పెంపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కవులు, రచయితలు, కళాకారుల నుంచి కోరిన కథలు, కవిత్వం, పాటలు, సృజనాత్మక రచనలకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమం పురోగతి, అందిన ఎంట్రీల స్థాయి, తదుపరి చర్యలపై పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం బేగంపేటలోని టూరిజం ప్లాజాలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి కవులు, రచయితలు, కళాకారుల నుంచి వందల సంఖ్యలో రచనలు పంపినట్లు అధికారులు మంత్రికి వివరించారు. కథలు, కవితలు, పాటలు, హరికథ, బుర్రకథలకు సంబంధించిన పలు రచనలు అందినట్లు చెప్పారు. ఈ సృజనాత్మక స్పందనపై మంత్రి జూపల్లి హర్షం వ్యక్తం చేశారు. ప్రజల్లో చైతన్యాన్ని మేల్కొలిపే శక్తి కవులు, కళాకారుల్లో ఉంది. వచ్చిన రచనల్లో అత్యుత్తమమైన, ప్రభావవంతమైన, సందేశాత్మక రచనలను మూల్యాంకనం చేసే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలి అని మంత్రి జూపల్లి అధికారులను ఆదేశించారు. సంక్రాంతి లోగా ఈ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపికైన రచనలతో ఒక ప్రత్యేక వివిధ కళా రూపాల్లో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి తదుపరి కార్యచరణను రూపొందించాలని సూచించారు. సమాజహితం కోసం సేవ చేస్తున్న ప్రతి రచయితను, కళాకారుడిని ప్రభుత్వం గౌరవించేందుకు ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ అభివృద్ధి అంతా డొల్ల... చంద్రబాబు విజన్ ఇదేనా?

వైసీపీ అధినేత జగన్... సీఎం చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక నిర్వహణ పూర్తిగా విఫలమైందని, ఆదాయం పడిపోతూ అప్పులు భారీగా పెరుగుతున్నాయని ఆరోపించారు. కాగ్ (CAG) విడుదల చేసిన తాజా గణాంకాలను ఉటంకిస్తూ ఆయన ట్వీట్ చేశారు. "2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగానికి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విడుదల చేసిన గణాంకాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో చాలా నిరుత్సాహకరమైన వృద్ధిని వెల్లడిస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు వేగంగా పెరుగుతాయని టీడీపీ, జనసేన ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు ఇది పూర్తి విరుద్ధంగా ఉంది. టీడీపీ కూటమి ప్రభుత్వ ఆర్థిక పనితీరును ఒక్కసారి పరిశీలిస్తే వారి వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో, రాష్ట్ర సొంత పన్నుల ఆదాయంలో గతేడాదితో పోలిస్తే కేవలం 7.03 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు వినియోగానికి అద్దం పడతాయి. ఈ రెండింటి ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం గతేడాది ఇదే సమయంతో పోలిస్తే కేవలం 2.85 శాతం మాత్రమే పెరిగింది. గత రెండేళ్ల (2023-24 నుంచి 2025-26) మొదటి అర్ధభాగంలో రాష్ట్ర సొంత పన్ను రాబడి వార్షిక వృద్ధి రేటు (%జూా+=%) కేవలం 2.75 శాతంగా ఉంది. ఇది మరింత ఆందోళన కలిగించే విషయం. అయినా, రాష్ట్రం అద్భుతమైన ఆర్థిక వృద్ధిని సాధిస్తోందని చంద్రబాబు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. 2024-25లో 12.02 శాతం, 2025-26లో 17.1 శాతం జీఎస్డీపీ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని వారు చెబుతున్నారు. ఈ స్థాయిలో వృద్ధి ఉంటే పన్నుల రాబడి కూడా 12 శాతం నుంచి 15 శాతం వరకు పెరగాలి. కానీ వాస్తవ వృద్ధి కేవలం 2.75 శాతం మాత్రమే. మరోవైపు, మూలధన వ్యయం గత రెండేళ్లలో మైనస్ 16 శాతం వార్షిక వృద్ధి రేటుతో క్షీణించడం మరింత బాధాకరం. 2019-24 మధ్య ఐదేళ్లలో రాష్ట్ర సొంత పన్ను రాబడి ఏటా సగటున 9.87 శాతం పెరిగింది. జీఎస్డీపీ వృద్ధి 10.23 శాతంగా నమోదైంది. ఆ గణాంకాలకు, ఇప్పటి వృద్ధికి పొంతన లేదు. మరి ఇంత తక్కువ రాబడి వృద్ధితో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని చంద్రబాబు ఎలా చెప్పగలరు? ఈ ప్రభుత్వ హయాంలో వేగంగా దూసుకుపోతున్నది ఒక్క అప్పుల విషయంలోనే. ఇప్పటివరకు టీడీపీ కూటమి ప్రభుత్వం రూ. 2,06,959 కోట్లను అప్పుగా తీసుకుంది లేదా ఒప్పందాలు చేసుకుంది. ఇది గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పులో 62 శాతం అని గణాంకాలు చెబుతున్నాయి" అని జగన్ తన ట్వీట్ లో వివరించారు.

## ఔటర్ సర్వీస్ రోడ్డు పక్కన గుర్తు తెలియని మృతదేహం

**వెలుతురు, ఆదిభట్ల నవంబర్ 16 :**



ఔటర్ సర్వీస్ రోడ్డు పక్కన గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన ఘటన ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఆదిభట్ల మున్సిపాలిటీ బొంగ్లూర్ సమీపంలోని ఔటర్ ఎక్సిట్ -12 నుంచి ఆదిబట్ల వెళ్లే సర్వీస్ రోడ్డు పక్కన గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు ఆదిబట్ల పోలీస్ స్టేషన్ సమాచారం రావడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. అలాగే క్లూస్ టీం వివరాలను సేకరిస్తుంది. ఈ ఘటనపై మహేశ్వరం అదనపు డీసీపీ సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు, ఆదిబట్ల సీఐ రవికుమార్, సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### తెలంగాణ రాష్ట్రానికి ఫోర్త్ వండర్‌గా రామోజీఫిల్మ్‌సిటీ

ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "రామోజీ అవార్డుల ఆలోచన చేసిన ఆయన కుటుంబ సభ్యులను అభినందిస్తున్నా. రామోజీ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని వారు భావించడం ప్రశంసనీయం. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరమంటే నాలుగు అద్భుతాలు గుర్తొస్తాయి. అందులో మొదటిది ఛార్మినార్, రెండోది గోల్కొండ, మూడోది హైటెక్ సిటీ, నాలుగు.. రామోజీ ఫిల్మ్‌సిటీ. తెలుగు సినీ పరిశ్రమ నంది అవార్డులతో మొదలై.. ఆస్కార్ అవార్డుల వరకు ఎదిగిందంటే ఈ ప్రాంతంలో కట్టిన స్టూడియోలతో పాటు రామోజీ ఫిల్మ్ సిటీ కూడా ఎంతో తోడ్పాటునందించింది. "ఈనాడు దిన పత్రిక 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఉదయం లేవగానే ఈనాడు పేపర్ చదవడం.. రాత్రి ఈటీవీ న్యూస్ చూసి నిద్రపోవడం రామోజీరావు తెలుగు ప్రజలకు అలవాటుగా మార్చారు. రాజకీయ నాయకులకు ఈ అలవాటు వ్యసనంగా మారింది. ఉదయం నాకు ఎన్ని పత్రికలు వచ్చినా ఈనాడు పేపర్ కచ్చితంగా చదువుతా. నిఖార్సైన నిజం ఏంటో తెలుసుకోవాలంటే ఈనాడు చదవాల్సిందే. ఇంటి వద్ద ఉన్నా.. ఎక్కడికి వెళ్లినా.. రాత్రి 9గంటలకు ఈటీవీ న్యూస్ తప్పనిసరిగా చూస్తా. వాళ్ల ఆలోచనలను కాకుండా.. జరిగిన వాస్తవాలను ప్రజలకు అందించాలన్న స్ఫూర్తి .. ఈనాడు, ఈటీవీలో కనిపిస్తుంది. పొంతన లేని వివిధ రంగాల్లో ఒకే వ్యక్తి రాణించడం చాలా కష్టం. రోజుకు 18 గంటలకు శ్రమించిన రామోజీరావు.. ఏ రంగంలో అడుగు పెట్టినా నంబర్ వన్‌గా నిలిచారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

#### ఇది నాకు దక్కిన గౌరవం: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

రామోజీరావు పేరిట ఏడు అవార్డులు ఇవ్వడం ప్రశంసనీయమని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రజాసేవ కోసం రామోజీరావు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఏడు రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు దక్కడం ఆయా రంగాల్లో వారి కృషికి గుర్తింపు అని అన్నారు. అవార్డు గ్రహీతలంతా దీనిని ఓ బాధ్యతగా గుర్తించి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. రామోజీరావు 89వ జయంతిని పురస్కరించుకొని రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన ఈ పురస్కారాల ప్రదాన కార్యక్రమానికి భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథులుగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, బండి సంజయ్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు పూర్వ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## టోక్యో డెఫ్లింపిక్స్ 2025 షూటింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన ధనుష్ శ్రీకాంత్‌కు కోటి 20 లక్షల రూపాయల ప్రోత్సాహం

క్రీడాశాఖ మంత్రి వెల్లడించారు.ఆదివారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో తెలంగాణ స్పోర్ట్స్ నూతన స్కూల్ ను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.క్రీడల్లో క్రమశిక్షణ చాలా అవసరమని,ఏకాగ్రత ఉంటేనే క్రీడల్లో రాణించగలమని విద్యార్థులు ఏకాగ్రత పెంచుకోవాలని సూచించారు. విద్యార్థి దశలోనే క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ కన్నా చిన్న దేశమైన సౌత్ కొరియా ఒలంపిక్స్ లో 36 స్వర్ణ పథకాలు గెలిచిందని, కానీ మనం ఒలంపిక్స్ లో ఎందుకు పథకాలు గెలవలేక పోతున్నామో విద్యార్థులు ఆలోచించుకోవాలన్నారు.స్పోర్ట్స్ స్కూల్లో జాయిన్ అయినవారు వీడియో గేమ్స్,టీవీలు,మొబైల్స్ లాంటి వ్యాపకాలపై దృష్టి మరల్చకుండా కేవలం క్రీడలపైనే ఆసక్తి కనబరచాలన్నారు.జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లను పెంచే యోచన చేస్తామని తెలిపారు.స్పోర్ట్స్ అథారిటీ లీగ్ తెలంగాణ 2025-26 విద్యా సంవత్సరం కోసం 80 మంది బాల బాలికలతో హన్మకొండ లో స్పోర్ట్స్ స్కూల్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేలా ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చిందని, దీంతో గ్రామీణ స్థాయి క్రీడాకారుల ప్రతిభను గుర్తించి అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.చిన్న వయసు నుంచే ప్రతిభావంతులను గుర్తించి వారికి పోషణ,శిక్షణ,శారీరకంగా దృఢంగా ఉండి క్రీడల్లో రాణించే విధంగా తీర్చిదిద్దడం జరుగుతుందని మంత్రి తెలియజేశారు.ఈ పాలసీ ద్వారా ప్రతి జిల్లాలో ఆధునిక స్టేడియాలు, శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రం స్పోర్ట్స్ హబ్ ఆఫ్ ఇండియా గా ఎదగడమే స్పోర్ట్స్ పాలసీ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని స్థాపిస్తుందని ఈ యూనివర్సిటీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో విద్యను అందించడం జరుగుతుందని తెలియజేశారు.ఇప్పటికే కోచ్ కోసం గురు వందనం పథకం కింద తెలంగాణ క్రీడా శాఖ కోచ్ల కోసం మొదటిసారిగా సంక్షేమ పథకం ప్రారంభించిందన్నారు. ఈ పథకం ద్వారా కోచ్ లకు 15 లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు.రాష్ట్రంలోని అన్ని స్టేడియాల్లో వేసవి శిక్షణ శిబిరాలు, శిక్షణ కార్యక్రమాల కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మొదటిసారిగా షేపింగ్ యంగ్ ఇండియా2025 పేరుతో సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహించామని తెలిపారు. గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించడం కోసం సీఎం కప్ 2024 ను నిర్వహించామన్నారు. మొదటిసారిగా పారా గేమ్స్ ను కూడా ఈ టోర్నమెంట్లో చేర్చడం జరిగిందని భవిష్యత్తులో మరింత కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,కడియం శ్రీహరి,నాగరాజు, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,మేయర్ గుండు సుధారాణి,సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

## జిన్నింగ్ మిల్లర్ల సమస్యలపై సానుకూల నిర్ణయం తీసుకోవాలి

వెంటనే ఎత్తివేసి, ఎకరానికి 12 క్వింటాళ్ల పరిమితితో కొనుగోళ్లు జరిపేలా చొరవ తీసుకోవాలని మంత్రిగారు కోరారు. రాష్ట్ర రైతులు ఇప్పటికే అకాల వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సీసీఐ వారు తీసుకొచ్చిన తేమశాతం, ఎకరానికి 7 క్వింటాళ్ల పరిమితి అనే నిబంధనలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇప్పటికే కేంద్రం జౌళిశాఖ మంత్రికి, సీసీఐ ఎండి గారికి లేఖలు రాశామని, అయినప్పటికి కేంద్రం నుండి ఎలాంటి స్పందన లేదని, దీంతో జిన్నింగ్ మిల్లర్లు సమ్మె చేస్తామన్నారని వారికి వివరించారు. కేంద్ర జౌళిశాఖ అధికారులు కోరినట్టుగా, జిల్లా వారి సరాసరి పత్తి దిగుబడి గణాంకాలను తయారుచేయడం జరిగిందని తెలిపారు. కావాలంటే రైతు వారీ గణాంకాలు కూడా అందచేస్తామని చెప్పారు. గణాంకాల ప్రకారం రాష్ట్ర సరాసరి దిగుబడి ఎకరాకు 11.74 క్వింటాళ్ల వరకు ఉందని కావున కొనుగోలు పరిమితిని 7 క్వింటాళ్ల నుండి 12 క్వింటాళ్లకు పెంచే విధంగా ఆదేశాలివ్వాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర రైతులు తుఫాన్, అకాల వర్షాలు లాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులతో ఇప్పటికే బాగా నష్టపోయారని, ఇప్పుడు కేంద్రం కూడా నిబంధనల పేరుతో జిన్నింగ్ మిల్లర్లను, రైతులను ఇబ్బందులకు గురిచేయడం భావ్యం కాదని అన్నారు. మానవథ ధృక్పతంతో ఆలోచించి కొనుగోలు నిబంధనలను ఎత్తివేసి, జిన్నింగ్ మిల్లర్ల సమస్యలను పరిష్కరించే దిశగా సీసీఐ అధికారులను ఆదేశించాలని మంత్రి కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రిగారి అధికార బృందం వెంటనే సీసీఐ అధికారులను తప్పనిసరి చర్యలు తీసుకునేవిధంగా వారిని ఆదేశిస్తామని మంత్రిగారికి హామీ ఇచ్చారు. ఇదేవిషయమై మంత్రిగారు ఢిల్లీలో రెసిడెంట్ కమిషనర్ గౌరవ ఉప్పల్ మరియు వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ గారిని కేంద్ర మంత్రిగారి అధికారులతో సమన్వయం చేసుకుంటూ మిల్లర్లు సమ్మె విరమించేలా చూడాలని సూచించారు. కేంద్రం విధించిన అనాలోచిత నిబంధనలతో ఇప్పటి వరకు కేవలం 67 వేల మంది రైతుల నుండి 1.18 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని మాత్రమే సేకరించడం జరిగిందని, కొనుగోళ్లు ఊపందుకునే సమయంలో మిల్లర్లు ఇలా సమ్మెలు చేస్తామనడం, కొనుగోళ్లు నిలిపివేస్తామని ప్రకటించడం రైతులకు మంచిది కాదన్నారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సమ్మె ఆలోచనలు విరమించాలని మిల్లర్లకు సూచించారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు జిన్నింగ్ మిల్స్ సమస్యలను సీసీఐ మరియు కేంద్రానికి తెలియజేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేస్తున్న సందర్భంలో వాళ్లు సమ్మెకి వెళ్తామనడం సరికాదు. ఇప్పటికే పత్తి రైతులు ప్రతికూల వాతావరణ పరిస్థితుల మూలంగా ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడిప్పుడే వానలు తగ్గి, ఎండలు పెరుగుతున్న సందర్భం ఇది. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సమ్మె నిర్ణయాన్ని విరమించుకోవాలని జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులను మంత్రిగారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జిన్నింగ్ మిల్లర్ల సమస్యల పరిష్కార దిశగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తుందని, వారికి తమ ప్రభుత్వం తరపున అన్ని సహాయ, సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు.

## చాయ్‌వాలా ప్రధాని అయ్యాడంటే కారణం అదే

హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో 'భారత రాజ్యాంగం – 75 సంవత్సరాలు' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, తాను ముఖ్యమంత్రిగా, జస్టిస్ గవాయ్ సీజేఐగా, జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఏపీ హైకోర్టు సీజేగా తమ విధులను నిర్వర్తిస్తున్నామంటే అదంతా రాజ్యాంగం కల్పించిన గొప్ప అవకాశమేనని పేర్కొన్నారు. సీజేఐ జస్టిస్ గవాయ్‌పై చంద్రబాబు ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. జస్టిస్ గవాయ్ మహారాష్ట్రలోని అమరావతి ప్రాంతం నుంచి వచ్చారని గుర్తుచేశారు. అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ ఆయన ఎంతో నిరాడంబరంగా ఉంటారని, ఎల్లప్పుడూ సమానత్వానికి ప్రాధాన్యత ఇస్తారని కొనియాడారు. "జస్టిస్ గవాయ్ చాలా మంచి మనసున్న వ్యక్తి. ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకునే గొప్ప తీర్పులను ఆయన వెలువరించారు" అని చంద్రబాబు అన్నారు. భారతదేశ భవిష్యత్తుపై చంద్రబాబు బలమైన విశ్వాసం వ్యక్తం చేశారు. "ప్రపంచంలోని అనేక దేశాలు యువత కొరతతో ఇబ్బందులు పడుతున్నాయి. కానీ, మన దేశంలో ఆ సమస్య లేదు. అపారమైన మానవ వనరులు మన సొంతం. సంస్కరణల తర్వాత ప్రజల ఆలోచనా విధానంలో మార్పు వచ్చింది. 2047 నాటికి ప్రపంచవ్యాప్తంగా భారతీయులు అత్యంత ప్రభావశీల శక్తిగా ఎదుగుతారన్న నమ్మకం నాకుంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సమాజంలో తప్పులు జరిగినప్పుడు వాటిని సరిదిద్ది, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో న్యాయవ్యవస్థ పాత్ర అత్యంత కీలకమని చంద్రబాబు నొక్కిచెప్పారు. ఆధునిక కాలంలో సోషల్ మీడియా ప్రభావంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "సోషల్ మీడియా వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరూ ఎడిటర్‌గా మారిపోతున్నారు. ఇష్టానుసారంగా వ్యక్తిగత దాడులకు పాల్పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి" అని ఆయన పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రసాదించిన 'ఒక వ్యక్తి–ఒక ఓటు' హక్కు ఒక గొప్ప వరమని చంద్రబాబు అభివర్ణించారు. "కొన్ని దేశాల్లో ఇప్పటికీ ప్రజలకు సమాన ఓటు హక్కు లేదు. కానీ, భారతదేశంలో పేద, ధనిక, స్త్రీ, పురుష బేధం లేకుండా అందరికీ సమాన ఓటు హక్కు ఉంది" అని ఆయన వివరించారు. సామాజిక, ఆర్థిక సమానత్వం ఉన్న సమాజాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ విధానాలు ఈ సమానత్వాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. "ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన సమాజాన్ని నిర్మించాలన్నదే నా ప్రణాళిక. ఇందుకు ప్రతి ఒక్కరి సహకారం కోరుతున్నాను" అని చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

## బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం రన్ ఫర్ సోషల్ జస్టిస్

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

### బీసీ జేఏసీ కన్వీనర్ జాజుల లింగంగౌడ్





**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 16:**

బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్ర పిలుపుమేరకు ఈరోజు బషీర్ బాగ్ లోని బాబు జగ్జీవన్ రావు విగ్రహం దగ్గర నుండి లోయర్ ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు రన్ ఫర్ సోషల్ జస్టిస్ పేరుతో రన్ నిర్వహించినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ల కోసం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. డిసెంబర్ ఒకటి నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కాంగ్రెస్ కూటమిలో ఉన్నటువంటి ఇండియా భాగస్వామ్య పక్షాలు పార్లమెంట్లో బిజెపిని నిలదీయాలని, బీసీల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు రిజర్వేషన్ల గురించి ఏమాత్రం పట్టించుకోకుండా ఉండడం సరికాదన్నారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే వారికి తగిన బుద్ధి చెప్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాలకూరి కిరణ్ ఆనంతుల సాయి ఈడిగ శ్రీనివాస్ స్వామి గౌడ్ పానుగంటి విజయ్ గూడూరు భాస్కర్ గుంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు



## భక్తుల సౌకర్యార్థం నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం....

**శేర్లింగంపల్లి నవంబర్ 16 వెలుతురు:**

మియాపూర్ బస్ బాడీ వద్ద గల శ్రీ కనకదుర్గ కాళిమాత ఆలయంలో భక్తులు కాళ్ళు కడుకోవడానికి పడుతున్న ఇబ్బందులను చూసి శ్రీ కనకదుర్గ కాళిమాత ఆలయ కమిటీ అధ్యక్షులు రాచమళ్ళ క్రిష్ణ గౌడ్ దంపతులు తమ సొంత నిధులతో భక్తులు సౌకర్యార్థం కాళ్ళు కడుక్కోవడానికి వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేసి ఆదివారం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన సలహాదారుడు ఉప్పల.ఏకాంత్ గౌడ్, ట్రెసరి ఈమనియల్ రాజ్, సెక్రటరీ పాపిరెడ్డి, రాంచందర్ గౌడ్, బాబు గౌడ్, రేకమ్మ, చందన, అనోక్, సుభాన్ గౌడ్, నవీన్, తిమ్మాయ, ఆలయ అర్చకులు నాని, గిరి, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సాంస్కృతి, సాంప్రదాయాలను నేటి తరానికి తెలియజేయాలి

**- సంచలనా స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో బాలోత్సవ్ వేడుక లు**



**వెలుతురు, హైదరాబాద్ నవంబర్ 16 :**
భారతీయ సాంస్కృతి సాంప్రదా యాలను నేటి తరానికి చిన్న తనం నుంచే తెలియజేయాలని బిజెపి డివిజన్ అధ్య క్షుడు రామ్ ప్రదీప్ అన్నారు. సంచలనా స్కూల్ ఆఫ్ డాన్స్, సంస్కార భారతి సంచ లన నృత్య పాఠశాల సంయుక్త ఆ ధ్వర్యంలో బలోత్సవ్ పేరిట జాతీ య సంగీత, నృత్య ఉత్సవాలు క ళ్యాణ్ ఆంఫీ థియేటర్ లో నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామ్ ప్రదీప్, సూర్య ది గ్లోబల్ స్కూల్అడ్మిన్ హెడ్ విరా ట్ మాదడి, శ్యామ గాయత్రి మ్యూ జిక్ అకాడమీ వ్యవస్థాపకురాలు శివపార్వతి చిల్లా, సంచలనా స్కూ ల్ ఆఫ్ డ్యాన్స్ వ్యవస్థాపకురాలు పద్మా కళ్యాణ్ పాల్గొని జ్యోతి ప్రజ్వ లన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ.. యువత విదేశీ సం స్కృతిని విడనాడి భారతీయ సాం స్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలన్నారు. సభకు ముందు నాదముద్ర స్కూల్ ఆఫ్ డ్యాన్స్ అధ్యక్షురాలు, నాట్య గురువు చైత న్య కుసుమ ప్రియ శిష్యులు ప్రద ర్శించిన భరతనాట్య నృత్య ప్రదర్శ నలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్ర మంలో సంస్కార భారతి ముఖ్య సలహాదారుడు డా.సంగిశెట్టి సత్య నారాయణ, వెంపటి శ్రీవల్లి శర్మ ప్రముఖ కళాకారుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

## వీర శైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో వైభవంగా సామూహిక ఉమామహేశ్వర వ్రతాలు..

**- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ రోజా దేవి రంగారావు దంపతులు..**



**కూకట్ పల్లి, నవంబర్ 16 వెలుతురు:**
సాత్విక కార్తీక మాసంలో శివారాధన అత్యంత విశేషమైనది. ఇందులో భాగంగా, కూకట్ పల్లిలోని వీర శైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం భక్తి పారవశ్యంతో కూడిన కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. కార్తీక మాసపు పుణ్య తిథిని పురస్కరించుకుని, సామూహికంగా నిర్వహించిన ఉమామహేశ్వర వ్రతం, శివ లింగ పూజలతో కూకట్ పల్లి ప్రాంతం శివనామస్మరణతో మార్మోగింది. రామలింగేశ్వర స్వామి (పాత శివాలయం) దేవస్థానం నందు, రామాలయం ఆర్చ్ సమీపంలో 10వ సామూహిక ఉమామహేశ్వర వ్రతాలు, సామూహిక శివ లింగ పూజలు, ప్రథమ, పునః లింగధారణ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివేకానంద నగర్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వీర శైవ లింగాయత్ సమాజ్ నిర్వాహకులు కార్పొరేటర్ దంపతులకు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం, సమాజ సభాపతి, సభ్యులు, భక్తుల సమక్షంలో వారిని ఘనంగా శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ప్రజా ప్రతినిధు లైన కార్పొరేటర్ దంపతులు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు రావడం తమకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చిందని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం, భక్తులు, సమాజ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**మునుగోడు పట్టణంలోని చౌటుప్పల్ రోడ్డులో శ్రీ వెంకటేశ్వర అసోసియేట్స్, బిల్డింగ్ డిజైనింగ్ మరియు ల్యాండ్ సర్వే కార్యాలయాన్ని ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**
**మునుగోడు వెలుతురు నవంబర్ 16:**

# బిసి విద్యార్థి జేఏసీ పోరాటం తో దిగి వచ్చిన ఓయూ ఉన్నత అధికారులు

**-బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ స్వామి గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన విద్యార్థి హర్ష..**

**- భవిష్యత్తులో హర్షకు ఉద్దేశపూర్వకంగా సెమిస్టరు, ప్రాక్టికల్లో మార్కులు తక్కువ వేసి వివక్షత చూపితే ఓయూ ఉన్నత అధికారుల భరతం పడుతాం**

**- బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ స్వామిగౌడ్ హెచ్చరిక**



**వెలుతురు, హైదరాబాద్ నవంబర్ 16 :**
ఉస్మానియా యూనివర్సిటీలోని నిజాం కళాశాలలో బీఎస్సీ (ఎలక్ట్రానిక్స్ ) మూడవ సంవత్సరం చదువుతున్న మిట్టపల్లి హర్ష విద్యార్థి సమస్యల పట్ల నిజాం కాలేజీ ప్రిన్సిపాల్ రాజశేఖర్ ను ప్రశ్నించినందుకు గాను ఆ కారణంగా మూడు నెలలు నుండి సస్పెండ్ చేసి వి ద్యార్థి హర్షను మానసిక వేదానకు గురి చేయడం జరిగింది. ఈ సమస్యను విద్యా ర్థి హర్ష తల్లిదండ్రులు ఓయూ విసి కుమా ర్ దృష్టికి తీసుకు వెళ్లి పలుమార్లు విన్న వించిన స్పందించాక పోవడంతో హర్ష తల్లిదండ్రులు ఈ సమస్యను బిసి వి ద్యార్థి జేఏసీ చైర్మన్ స్వామి గౌడ్ దృష్టికి తీసుకు రావడంతో స్వామి గౌడ్ సూచ నతో హర్ష తల్లిదండ్రులు హైకోర్టుకు వెళ్ల డంతో హైకోర్టు జడ్జి మెంట్ విద్యార్థి హర్ష కు అనుకూలంగా తీర్పు రావడం జరిగిం ది. హైకోర్టు జడ్జిమెంట్ ను భేఖాతారు చేసిన ఓయూ విసి కుమార్ ను విద్యార్థి హర్ష తల్లిదండ్రులు పలుమర్లు కలిసి విన్నవించి వేడుకున్న కూడ పట్టించుకోకా పోవడంతో విద్యార్థి హర్ష మరియు వారి తల్లిదండ్రులు మళ్ళీ ఈ సమస్యను బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ స్వామి గౌడ్ దృష్టికి తీసుకు రావడంతో రంగంలోకి దిగిన స్వా మి గౌడ్ ఈ సమస్యను సీరియస్ గా తీసు కొని ఎస్సి , ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెం కటయ్య దృష్టికి తీసుకు వెళ్లడంతో ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఓయూ ఉన్నత అధికారాలను గట్టిగ మందలించడంతో దెబ్బకు దిగివచ్చిన ఓయూ ఉన్నత అధికారులు విద్యార్థి హర్షకు షరతులు లేకుండ తిరిగి కాలేజీ అడ్మిషన్, హాస్టల్ వసతితో పాటు అన్ని పరీక్షలు నిర్వహించే విధంగా అనుమ తులు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో విద్యార్థి హర్షకు సెమిస్టరు, ప్రాక్టికల్లో మార్కులు తక్కువ వేసి వివక్షత చూపితే ఓయూ ఉన్నత అధికారుల భరతం పడు తామని బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ స్వా మి గౌడ్ హెచ్చరించారు. ఈ సమస్యను తన దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి విద్యార్థి భవిష్యత్ నిలబె ట్టిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు బిసి విద్యార్థి జేఏసీ తరపున ప్రత్యక ధన్యవాదా లు తెలియజేస్తున్నాం. ఈ సంద ర్భంగా బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతు విద్యార్థు లకు మంచి చేస్తే ఓయూ ఉన్నత అధికారుల కు అండగా ఉంటామని, అదేవిధంగా విద్యార్థులకు చెడు చేస్తే పోరాటం చేస్తూ విద్యార్థుల హక్కులను కాపాడుతామని ఓ యూ ఉన్నత అధికారులను హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ నాయకులు గణేష్ గౌడ్, అరవింద్, శివ యాదవ్, శ్రవణ్, లక్ష్మణ్, శ్రీకాంత్, తదిత రులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు కేసులు

**- 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క తప్పు చేయలేదు, చేయనుకూడా**

**-బీజేపీ నేత కోలన్ శంకర్ రెడ్డి**



**మహేశ్వరం వెలుతురు నవంబర్ 16:**
రాజకీయంగా తనను ఎదుర్కోలేక కొందరు నాపై కక్షకట్టి తప్పుడు కేసులు పెట్టి, నా పేరు ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బాలాపూర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం బాలాపూర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. అధికార పార్టీకి చెందిన కొందరు తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, అందుకు నిదర్శనం ఎలాంటి తప్పు లేకున్నా తనపై తప్పుడు కేసు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. కొందరు కావాలని పోలీసులతో చేతులు కలిపి తప్పుడు కేసులు పెట్టారని, తప్పుడు కేసులు పెట్టిన పోలీసు అధికారులపై, అందుకు సహకరించిన వారితో పాటు నాపై వ్యక్తిగతంగా లేని పోనీ ఆరోపణలు చేసిన వారిని వదిలేది లేదన్నారు. అవసరం అనుకుంటే పరునష్టం దావా కూడా వేయనున్నట్లు చెప్పారు. శ్రీరామ్ నగర్ ప్లాట్ విషయంలో జరిగిన వ్యహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. కేవలం నేను ఇచ్చిన డబ్బులను మాత్రమే తిరిగి తీసుకోవడం జరిగిందన్నారు. కానీ ఇవేమీ పట్టని నార్సింగ్ పోలీస్ లు తప్పుడు కేసు పెట్టారన్నారు. తప్పుడు కేసు పెట్టిన పోలీసు అధికారులపై కూడా చట్టపరంగా ముందుకు వెళ్లనున్నట్లు చెప్పారు. చేయని నేరానికి కావాలని తనపై తప్పుడు కేసు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై పెట్టిన అక్రమ కేసుపై డిజిపితో పాటు సిపికి ఫిర్యాదు చేయనున్నట్లు శంకర్ రెడ్డి తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు సమగ్ర విచారణ చేసి, నిజానిజాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు చిన్న తప్పు కూడా చేయని, నన్ను కొందరు వ్యక్తిగతంగా కీచపరిచే విధంగా మాట్లాడడం జరిగిందని, అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవి కుమార్, సుధాకర్, భూషణం, పాపయ్య, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణరావు, నరసింహ జోరల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.


# మేము దాచుకున్న మా డబ్బులు మాకు ఇవ్వండి

**- పెన్షనర్ల ఆందోళన నేడు 17 న ఇందిరా పార్కు వద్ద పెన్షనర్ల మహాధర్నా**



**ఇ. రఘునందన్ కన్వీనర్**
**- తెలంగాణ పెన్షనర్స్ ఫోరం(టి.పి.ఎఫ్)**






**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 16:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ తమకు రావాల్సిన పెన్షనరీ బెనిఫిట్స్ కోసం ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ఉద్యమానికి సిద్ధమైంది. పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బకాయిలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రేపు అనగా నవంబర్ 17, 2025న హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నారు. పెన్షనర్లు తమ రిటైర్మెంట్ బెనిఫిట్స్ సుదీర్ఘ కాలం నుండి రాకపోవడం వలన తమ కుమార్తెల పెళ్ళిళ్ళు చేయలేక, రిటైర్మెంట్ కాక ముందు తీసుకున్న బ్యాంకు లోన్లు తమకు వచ్చే రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో ఆ లోన్లు చెల్లించవచ్చని ఆశించి అవి సకాలంలో రాకపోవడంతో ఆవేదనతో దిగులుతో ఇప్పటికే పదుల సంఖ్యలో రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్స్ గుండె ఆగి చనిపోయారు. ఉదాహరణకు సెప్టెంబర్ 2024 లో రిటైర్ అయిన కొండేటి సోమిరెడ్డి అనే ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గత జూన్ (2025) నెలలో తనకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాకపోవడంతో తీవ్ర మనోవేదనతో, దిగులుతో గుండెపోటుతో చనిపోయిన విషయం అన్ని దినపత్రికలు ప్రచురించాయి. హై కోర్టు కూడా పెన్షనర్స్ కి వారికి చెల్లించాల్సిన డబ్బులు చెల్లించాలని ఆదేశిస్తూ మొట్టికాయలు వేసినా ప్రభుత్వంలో కదలిక లేదు. కనికరం లేదు. ఇది తీవ్రంగా విచారించాల్సిన విషయం.

ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తమ పట్ల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందని, ముఖ్యంగా 2024 మార్చి తర్వాత రిటైర్ అయిన సుమారు 9,000 మందికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పెన్షనర్స్ జేఏసీ ఆవేదన వ్యక్తం చేసింది. దాదాపు 40 నెలల డీఏ బకాయిలు, రూ. 16 కోట్ల వరకు గ్రాట్యుటీ, పింఛన్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయి.

ప్రధాన డిమాండ్లు ఇవే :

రిటైర్మెంట్ బెనిఫిట్స్ విడుదల: 2024 మార్చి నుండి రిటైర్ అయిన సుమారు 9000 మంది ఉద్యోగులకుపెండింగ్లో ఉన్న గ్రాట్యుటీ, కమ్యుటేషన్ ఇతర బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలి.

పెండింగ్ డీఏలు: పెన్షనర్లకు రావాల్సిన సుమారు 40 నెలల డియర్నెస్ అలవెన్స్ బకాయిలను వెంటనే చెల్లించాలి.

నగదు రహిత చికిత్స: ఎంప్లాయీస్, పెన్షనర్ల కు అమలుచేస్తున్న హెల్త్ స్కీమ్ ను పటిష్టంగా అమలు చేసి, కార్పొరేట్ ఆసుపత్రుల్లో పెన్షనర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నగదు రహిత చికిత్సలు అందించాలి. రెండు నెలల క్రితం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల జె ఏ సి ఉద్యమ కార్యాచరణ ప్రకటించినప్పుడు త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని ప్రతి నెల 700 కోట్లు విడుదల చేస్తూ పెండింగ్ బిల్లులు క్రమంగా చెల్లిస్తామని, వారం రోజుల్లో ఉద్యోగుల హెల్త్ స్కీమ్ పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటుచేస్తామని ప్రకటించటం, ఆ రకంగా సమావేశం జరగడం త్వరలో విధి విధానాలూ ప్రకటించి అమలు చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రకటించాడు. ఐతే ఇంతవరకూ విధి విధానాలూ తయారు చేయడం గానీ అమలు చేయడం గానీ ఇంతవరకూ జరగలేదు. ఇది ప్రభుత్వ చిత్త శుద్ధి నీ తెలియచేస్తుంది. ఇది ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను మోసం చేయడమే. ఇంకా మోస పోవడానికి పెన్షనర్లు సిద్ధంగా లేరు.

ఓపీఎస్ అమలు: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానం ను అమలు చేయాలి. (ఎన్నికలలో ఇచ్చిన ప్రభుత్వ హామీని నెరవేర్చాలి)

పెండింగ్ బిల్లులు: పెన్షనర్లకు సంబంధించిన మెడికల్ బిల్లులు, జీపీఎఫ్, ఇన్సూరెన్స్ అడ్వాన్సులు, ఇతర పెండింగ్ బిల్లులన్నింటినీ గ్రీన్ ఛానెల్ ద్వారా వెంటనే చెల్లించాలి.

పీఆర్సీ నివేదిక: 2024 జూలై నుండి పెన్షనర్లకు వర్తించే పే రివిజన్ కమిషన్ నివేదికను వెంటనే తెప్పించుకుని, మెరుగైన ఫిట్మెంట్ను ప్రకటించాలి.

ఈ సందర్భంగా తెలంగాణ పెన్షనర్స్ ఫోరం నాయకులు ఇ.రఘునందన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ... ప్రభుత్వం సంక్షేమ పథకాలకు నిధులు ఉన్నాయని చెబుతోంది. మరి న్యాయంగా రావాల్సిన తమ సొంత డబ్బులు తమకు ఇవ్వడానికి నిధులు ఎందుకు లేవు? తమ డబ్బుల కోసం తాము ధర్నాలు చేయాల్సిన దుస్థితి దారుణం అని వారు విమర్శించారు. తాము నెల నెలా దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్ (జీ పి ఎఫ్) డబ్బులు రిటైర్ అయిన తర్వాత ఇవ్వాలి. అవి కూడా ఇవ్వడం లేదు.

కావున ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రేపు అనగా నవంబర్ 17, 2025న ఇందిరాపార్కు వద్ద జరిగే ఈ మహాధర్నాలో రాష్ట్రంలోని పెన్షనర్లందరూ తమ కుటుంబాల సమేతంగా పాల్గొని తమ నిరసనను తెలియజేయాలని జేఏసీ పిలుపునిచ్చిందనీ వారు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి కమిటీలు వేసి కాలయాపన చేయకుండా, తక్షణమే జేఏసీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం తమ శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాల్సిన పెన్షనర్లు ఇప్పటికే జిల్లా డివిజన్ కేంద్రాల్లో ధర్నాలు ర్యాలీలు నిర్వహించారు.

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు కూడా సమాజంలో భాగమే. వారిని విస్మరించడం సరైంది కాదు. మా సమస్యలను పరిష్కరించకుంటే, భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అని జేఏసీ నాయకులు ప్రకటించారు.

# ప్రజా ప్రభుత్వంలో నెరవేరిన పేదోడి సొంతింటి కల

**- మునుగోడు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**చండూరు వెలుతురు నవంబర్ 16:**
చండూరు మండలం తస్కానీ గూడెంలో నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తస్కానికి గూడానికి చెందిన షేక్ లతీఫ్ మున్నాబి దంపతులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ గృహాన్ని మంజూరు చేసింది... ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పాటు తన సొంత నిధులను కొంత సమకూర్చుకొని ఇంటిని పూర్తి చేసుకున్నాడు షేక్ లతీఫ్.. నియోజకవర్గంలోనే మొట్టమొదట ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న షేక్ లతీఫ్ ఇంటికెళ్లి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు గౌరవ ఎమ్మెల్యే... ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ అధికారులు స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి, తస్కానీ గూడ గ్రామ కాంగ్రెస్ నాయకులు, చండూరు మండలం నాయకులు పాల్గొన్నారు







# హైదరాబాద్, రంగారెడ్డి

## కోటయ్య గూడెం మాదన్న చెరువును పరిశీలించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**- కురంపల్లి వద్ద ఎస్ఎల్బీసీ కెనాల్ నుండి లిఫ్ట్ ద్వారా మాదన్న చెరువుని నింపాలని ఎమ్మెల్యే కి విన్నవించిన కోటయ్య గూడెం గ్రామస్తులు**



**చండూరు వెలుతురు నవంబర్ 16:**
కోటయ్య గూడెం లోని మాదన్న చెరువును పరిశీలించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోటయ్య గూడెం గ్రామ ప్రజలు, స్థానిక నాయకులతో కలిసి ఆయన చెరువు కట్టను పరిశీలించారు.. ఎమ్మార్పీ నుండి ఉదయ సముద్రం వరకు వచ్చే ఎస్ ఎల్ బి సి కెనాల్ పై కురంపల్లి వద్ద మోటార్ ని ఏర్పాటు చేసి నీటిని లిఫ్టు చేసినట్లయితే మాదన్న చెరువును నింపవచ్చని, ఈ చెరువు నిండితే ఉడతల పల్లి చెరువుతోపాటు కస్తాల గ్రామానికి చెందిన భూములు మొత్తం సస్యశ్యామలగా మారుతాయి అని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గారికి వివరించారు.. గతంలో జి ఎడవెల్లి గ్రామం నుండి చండూరు పట్టణానికి త్రాగునీటిని అందించడానికి ఏర్పాటుచేసిన పైపులైను వృధాగా ఉన్నదని కురంపల్లి వద్ద ఒక మోటార్ను ఏర్పాటు చేసి ఆ పైప్ లైన్ కి కనెక్షన్ చేసినట్లయితే చాలా తక్కువ ఖర్చుతో మాదన్న గూడెం చెరువును నింపే అవకాశాలు ఉన్నాయని ఈ విషయాలను పరిశీలించాలని గౌరవ ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు.. సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా మాదన్న చెరువు పై దృష్టి సారిస్తానని అన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ గుర్రాల పరమేష్



**చౌటుప్పల్ వెలుతురు నవంబర్ 16:**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లక్కారం లోని ఎం ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన సంస్థాన్ నారాయణపురం మండలం గుడ్డి మల్కాపురం గ్రామానికి చెందిన బద్రి మల్లయ్య యాదమ్మ ప్రథమ కుమారుడు బద్రి కార్తీక్ వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ గుర్రాల పరమేష్ అదేవిధంగా వార్త నివేదన, బాలు టీవీ రిపోర్టర్ ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కత్తుల ముత్యాలు, కత్తుల నర్సింహ్మా, కత్తుల శేఖర్, కత్తుల వినయ్ కుమార్, కత్తుల ప్రేమ్ కుమార్, కత్తుల ప్రదీప్ కుమార్, గుర్రాల మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు లో రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమాన్ని నిర్వహించిన బీసీ సంఘాలు

**- బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్ ఇవ్వాలని, దానిని రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్**



**మునుగోడు వెలుతురు నవంబర్ 16:**
బీసీలకు 42 శాతం విద్య ఉద్యోగం రాజకీయ లలో చట్టబద్ధత కల్పించాలని బిసి జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు ఆదివారం ఉదయం మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుండి చౌటుప్పల్ రోడ్డు హైస్కూల్ నల్లగొండ రోడ్డు మార్కెట్ యాడ్ వరకు రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బూడిది లింగయ్య యాదవ్ మండల అధ్యక్షులు గుంటూజూ వెంకటాచారి సిపిఐ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు విధుల కంటి కైలాసం బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఆరేళ్ల సైదులు నేరటి మల్లేష్ ఈర్ల లింగస్వామి పర్వతం గోవర్ధన్ దొరమామిడి యాదప్ప నవీన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## తిమ్మాపూర్ లో షార్ట్ ఫిలిం ప్రారంభించిన సొల్లు అజయ్ వర్మ...



**తిమ్మాపూర్ వెలుతురు నవంబర్ 16:**
తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం రోజున తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ నా పెద్ద కొడుకు చాలా మంచోడు షార్ట్ ఫిలిం అనే షార్ట్ ఫిలిం ను క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా అజయ్ వర్మ మాట్లాడుతూ ఒక మంచి సందేశతాత్మక సినిమాను ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో దర్శకులు అక్కెన భాస్కర్ ఈ షార్ట్ ఫిలింకు శ్రీకారం చుట్టడం సంతోషకరమన్నారు. ఈ సినిమాలో బంధాలను తల్లిదండ్రులు , కొడుకు కోడలు మధ్య అనురాగాలు ఆప్యాయతలను, బాధ్యతలను తెలియజేసే విధంగా షార్ట్ ఫిలిం ఉంటుందని చిత్ర దర్శకుడు ఈ సందర్భంగా తెలియజేశారు. తెలియజేశారు. ఈ సినిమాలో నటీనటులు అలేఖ్య , రాధా కిషన్ తెలంగాణ లక్ష్మి పెద్ద , సర్వర్ బై తిరుపతి, సమరసింహారెడ్డి నందు తదితరులు నటిస్తున్నారు

## వివేకానంద నగర్ లోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో మకర మండల దీక్ష లను ప్రారంభించిన అరుణ్ గురుస్వామి...

**- ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన వడ్డేపల్లి గురుస్వామి...**

**కూకట్ పల్లి నవంబర్ 16 వెలుతురు:**
హరిహర సుతుడు, శబరిమల వాసుడు, శ్రీశ్రీశ్రీ అయ్యన్ అయ్యప్ప దేవా స్వామి వారి పవిత్ర మకర మండల దీక్ష నెల ఈ సంవత్సరం 2025 నవంబర్ 16 ఆదివారం నుండి ప్రారంభమైన సందర్భంగా కూకట్ పల్లి అయ్యప్ప స్వామి ఆలయంలో మండల దీక్ష పూజలు మాన్యశ్రీ అరుణ్ గురు స్వామి చే ఘనంగా ప్రారంభించారు. అరుణ్ గురుస్వామి కరకమలముల చే జరిగిన ధ్వజారోహణ కార్యక్రమంలో అయ్యప్ప పరమ భక్తుడు కూకట్ పల్లి అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు గురు స్వామి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో మండల పూజ ప్రారంభం సందర్భంగా ఆదివారం 118 అయ్యప్ప స్వాములు మాల ధరించారు. అనంతరం ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మండల పూజ భక్తి - నిబద్ధతలకు ప్రతీకగా నిలిచే ఆచారమణి, అయ్యప్ప స్వామి భక్తుల హృదయాల్లో ప్రత్యేకమైన స్థానం కలిగిన ఆధ్యాత్మిక సాధన మండల పూజ



అని తెలిపారు. అయ్యప్ప స్వాములు అందరూ కూడ ఈ దీక్షను మనకు కలిగినంత లో స్వామి వారి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుని నియమాలతో 41 రోజులు దీక్షను పాటించి శ్రీ అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలకు పాత్రులు కావాల్సిందిగా కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. అలాగే నేటినుంచి అయ్యప్ప స్వాములు అందరికి సౌలభ్యం కోసం కూకట్ పల్లి అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నప్రసాద (బిక్ష), సాయంత్రం అల్పాహారం కార్యక్రమం ప్రారంభమై వచ్చే నెల డిసెంబర్ 31'వ తేదీ వరకు కొనసాగుతుందని



తెలియజేశారు. పవిత్రమైన 41 రోజుల వ్రతం -మండల పూజ గత 34 సంవత్సరాలుగా కూకట్ పల్లీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో, అయ్యప్ప స్వామి భక్తులు, అయ్యప్ప మండల పూజను ఆచరిస్తూ, ఆధ్యాత్మిక వ్రతం అత్యంత పవిత్రంగా విజయవంతంగా నిర్వహిస్తున్నామని రాజేశ్వరరావు గురుస్వామి తెలిపారు.అలాగే అయ్యప్ప స్వామి ఆలయానికి విచ్చేసిన స్వాములకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు.

## పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా జట్ల భాస్కర్

**- నూతనంగా ఎన్నికైన పద్మశాలి ఉద్యోగుల కార్యవర్గం**

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 16 :**
సంగారెడ్డి జిల్లా :- తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం సంగారెడ్డి,మెదక్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలు ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించారు. సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్య దర్శి రవికుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరుగగా అధ్యక్షుడిగా నారాయణఖేడ్ పట్టణానికి చెందిన జట్ల భాస్కర్.అసోసియేట్ ప్రెసిడెంట్లు చింతా బలరాం,గిరి, ఉపాధ్యక్షులు శ్వేత,



జట్ల.భాస్కర్ అధ్యక్షులు



ఆంజనేయులు,యాదగిరి, ప్రధాన కార్యదర్శి వరప్రతాప్,సహాయ కార్య దర్శి అరుంధతి, వెంకటేశం, కోశాధికారి శివకుమార్ లను కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చెట్ల భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు.

## నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న కురుమ సంఘం నాయకులు



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 16 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం కురుమ సంఘం కోశాధికారి నరసన్న సోదరుడు మారుతి కూతుళ్ళ నూతన వస్త్రాధారణ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మేకల మాల్గొండ , నారాయణఖేడ్ నియోజకవర్గం అధ్యక్షుడు నర్సింలు యువత అధ్యక్షుడు వెంకట్, లెక్చరర్ విట్టల్ సార్ నారాయణఖేడ్ మండల అధ్యక్షుడు నవనాథ్ నాగల్ గిద్ద మండల్ యువత అధ్యక్షుడు భీమన్న తుకారం రమేష్ సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతుల కళ్యాణంలో పద్మశాలీలు

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 16 :**
సంగారెడ్డి :- నారాయణఖేడ్ మండల పరిధిలోని ఆకుల లింగాపూర్ గ్రామంలో శ్రీ భక్త మార్కండేయ ఆలయం నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన శివపార్వతుల కళ్యాణంలో పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా గత వారం రోజులుగా సప్తహా కార్యక్రమం కొనసాగుతుండగా





ఆదివారం గాధ పూజ వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఆలయ నిర్వహకులు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు నందాల పండరి,అధ్యక్షులు గున్నాల నర్సింలు,కోశాధికారి చిప్ప అనంతం, సామలభశెట్టి యువజన సంఘం అధ్యక్షులు గుండు శివకుమార్,జనరల్ సెక్రెటరీ గోస్కె శ్రీనివాసులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో పోలీసుల పరేడ్ నిర్వహణ

**- పోలీస్ ల పనితీరును పరిశీలించిన డీఎస్పీ నరేందర్ గౌడ్**




**తూప్రాన్ వెలుతురు నవంబర్, 16:**
తూప్రాన్ లో శనివారం ఉదయం సెంట్ ఆర్నాల్డ్ స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించిన పోలీసుల పరేడ్ లో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ పాల్గొని పోలీస్ ల పనితీరును పరిశీలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. తూప్రాన్ పట్టణంలోని సెంట్ ఆర్నాల్డ్ స్కూల్ గ్రౌండ్ లో శనివారం ఉదయం వారపు పరేడ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, తూప్రాన్ సీఐ రంగకృష్ణతో పాటు తూప్రాన్ పోలీస్ స్టేషన్, మనోహరాబాద్ పోలీస్ స్టేషన్, శివాంపేట పోలీస్ స్టేషన్, యెల్దుర్తి పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు. డీఎస్పీ నరేందర్ గౌడ్ పరేడ్ను పరిశీలించి, తమ విధుల్లో పనితనాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని సిబ్బందికి సూచనలు అందించారు.

## డబుల్ బెడ్రూమ్ గృహప్రవేశంలో పాల్గొన్న జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి. రాములు నేత

**- పలు సమస్యల పరిష్కారానికి హామీ**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 16:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో వరుసగా గృహప్రవేశాలు జరుగుతున్నాయి. నిజమైన పేదలకే ఇళ్లు అందేలా కృషి చేస్తున్న 11వ వార్డు ప్రజానాయకుడు, జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి. రాములు నేత ఆదివారం కాలనీలో నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. కాలనీ వాసుల ఆహ్వానం మేరకు సునీత-రఘు దంపతుల గృహప్రవేశానికి వెళ్లిన ఆయనను లబ్ధిదారులు ఘనంగా సన్మానించారు. రాములు నేత మాట్లాడుతూ... తన వార్డులో నివసిస్తున్న నిరుపేదలను వ్యక్తిగతంగా గుర్తించి, దరఖాస్తుల నుంచి విచారణ వరకు ప్రతి దశలో పర్యవేక్షించడంతో 125 పైచిలుకు డబుల్ బెడ్రూమ్ గృహాలు 11వ వార్డుకు కేటాయించబడ్డాయని తెలిపారు. నిజమైన పేదలకు ఇళ్లు అందడమే తన ప్రధాన ధ్యేయమని చెప్పారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ కాలనీలో మంచినీటి సరఫరా, వీధుల్లో విద్యుత్ దీపాల లేక ఇబ్బందులు, జహీరాబాద్ బస్టాండ్



నుంచి కాలనీకి ప్రత్యేక బస్సు సౌకర్యం అవసరం వంటి పలు సమస్యలు ఆయన దృష్టకి తీసుకొని రాగ వెంటనే స్పందించిన రాములు నేత పురపాలక సంఘం కమిషనర్తో మాట్లాడి కాలనీ శుభ్రత, నిరంతర వాటర్ సప్లై, వీధిలైట్లు ఏర్పాటు వంటి అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే లబ్ధిదారుల ప్రతినిధులతో కలిసి డిపో మేనేజర్ను కలిసి ప్రత్యేక బస్సు సౌకర్యం కూడా కల్పించేలా చూస్తానని హామీ ఇచ్చారు. తన మాటకు నిలబడే నాయకుడిగా పేరుగాంచిన రాములు నేత ఇచ్చిన హామీలతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా నారాయణఖేడ్లో బస్సు జాత

**- అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు**

**- ప్రజాసమస్యల పరిష్కారానికి సిపిఐ కట్టుబాటు పశ్య పద్మ**

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 16 :**
సంగారెడ్డి జిల్లా :- సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా బస్సు జాత నారాయణఖేడ్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నేతలు ప్రణామాలు అర్పించారు. కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. ఆనంద్ అధ్యక్షత వహించారు.అనంతరం నిర్వహించిన సభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ మాట్లాడుతూ, భారత రాజకీయ ప్రస్థానంలో సిపిఐ పోషించిన పాత్రను విపులంగా వివరించారు. దేశంలో పదుల సంఖ్యలో రాజకీయ పార్టీలు పుట్టి మాయమైనప్పటికీ, సిపిఐ మాత్రం తన సిద్ధాంతాలు, ప్రజల పట్ల నిబద్ధత, పోరాట స్ఫూర్తి వల్ల శతాబ్ద కాలంగా ప్రజల మధ్య మరింత బలంగా నిలుస్తోందని పేర్కొన్నారు.పశ్య పద్మ మాట్లాడుతూ....నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరగబడి ప్రజలకు న్యాయం చేసిన మొదటి శక్తి సిపిఐ అని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వేలాదిమంది కమ్యూనిస్టులు ప్రాణాలు అర్పించిన త్యాగం వల్లే పది లక్షల మంది రైతులకు భూములు అందాయని,ఆ పోరాటం భారత భూసంస్కరణల చరిత్రలో అత్యంత గొప్ప ఘట్టమని పేర్కొన్నారు.
సిపిఐ ప్రజల సమస్యలపై గళమెత్తే పార్టీగా, సామాజిక న్యాయానికి పోరాడే శక్తిగా నిలుస్తుందన్నారు. పాఠశాలలు,



ఆసుపత్రులు, రైతు సదుపాయాలు, మహిళల రక్షణ, కార్మికులకు గౌరవప్రద జీవనోపాధిఇవి సిపిఐ మొదటి రోజు నుంచి నేటి వరకు ప్రధాన లక్ష్యాలేనని చెప్పారు.

### *మంజీరా పరివాహక ప్రాంత రైతులకు నీటి కోసం అల్లాడింపులు*

పశ్య పద్మ మాట్లాడుతూ మంజీరా పరివాహక ప్రాంతమైన నారాయణఖేడ్ నియోజకవర్గంలో రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయిపల్లి ప్రాంతంలో నూతన ప్రాజెక్ట్ నిర్మించడం అత్యవసరం కావడంతో అధికారులు, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు సంవత్సరాల తరబడి ఆశించి ఏం లభించక, తోటలు ఎండ పోతున్నాయని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రైతులు తమ భూమిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తారు కనుక, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరారు.

### *ప్రాంతీయ యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించాలి*

యువత నిరుద్యోగ సమస్య ప్రాంతంలో పెరుగుతోందని పశ్య పద్మ ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికంగా పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగాలు కల్పించవచ్చని, ఇందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. శతాబ్ది ముగింపు ఉత్సవాలు ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ బహిరంగ సభకు ప్రజలు కార్మికులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

### *వేదికపై పాల్గొన్న నేతలు*

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడు వలివుల్ల ఖాద్రి, రైతు సమితి రాష్ట్ర అధ్యక్షుడు నరేంద్ర ప్రసాద్, ప్రజా నాట్యమండలి సభ్యులు పాల్గొన్నారు. అలాగే సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంబడి దత్తు రెడ్డి, సిహెచ్ అశోక్, కౌన్సిల్ సభ్యులు చిరంజీవి, ఇసాక్, సతీష్, స్థానిక నాయకులు పుప్పాల అశోక్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నాయకులు శతజయంతి కార్యక్రమాల అవసరాన్ని, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ పోరాట పంథాను ప్రజలకు వివరించారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తం








**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 16:**
జిల్లా పరిధిలో శనివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం పాల్గొని నూతన దంపతులకు ఆశీర్వచనాలు అందించారు. న్యాల్కల్, జహీరాబాద్, ఝరాసంఘం మరియు మునిపల్లి మండలాల్లో జరిగిన వివాహ మహోత్సవాల్లో ఆయన ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. న్యాల్కల్ మండలం రేజింతల్ గ్రామంలోని శ్రీ సిద్ధివినాయక మందిరంలో మెటల్కుంట గ్రామానికి చెందిన బి. మల్లారెడ్డి కుమారుని వివాహ వేడుక, జహీరాబాద్ పట్టణంలోని ఎన్. కన్వెన్షన్‌లో రంజోల్ గ్రామం యం. బీమాశంకర్ కుమారుని వివాహం, ఝరాసంఘం మండల కేంద్రంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో మేదపల్లి గ్రామానికి చెందిన బి. సంఘమేశ్వర్ కుమార్తె వివాహం, అలాగే మునిపల్లి మండలం కంకోల్ గ్రామంలోని అభిషేక్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో తాటిపల్లి గ్రామం చిట్టెపు గోపాల్ రెడ్డి కుమారుని వివాహాల్లో నరోత్తం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు వివాహాల్లో పాల్గొన్న నాయకుల్లో మాజీ జడ్పీటీసీ పండరీనాథ్, మాజీ సర్పంచ్ బి. జగదీశ్వర్, శంకర్, మల్లయ్యస్వామి, వెంకట్ రెడ్డి, శికారి గోపాల్, యం. జైపాల్, పెంటన్న, గఫార్, పవన్ రాథోడ్, మేఘనాథ్ తదితరులు ఉన్నారు.

## SSMB 29 : టైటిల్ "వారణాసి".




**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 16 :**
రాజమౌళి – మహేష్ బాబు కాంబినేషన్లో తెరకెక్కుతున్న SSMB 29 సినిమాకు "వారణాసి" టైటిల్ ఖరారైంది. అలాగే మహేష్ బాబు క్యారెక్టర్ రుద్ర గా పరిచయం చేస్తూ రాజమౌళి పోస్టర్ను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇందులో మహేష్ బాబు నందిపై కూర్చున్న లుక్కు అదిరిపోయింది. వారణాసి మూవీ నుంచి Glimse విడుదలైంది. సైన్స్ ,డివోషన్ చరిత్రను మిక్స్ చేస్తూ ఉన్న వీడియో గూస్ బాంప్స్ తెపిస్తుంది. ఎస్ ఎస్ రాజమౌళి మాట్లాడుతూ 'ఈ సినిమా మొదలు పెట్టేటప్పుడు రామాయణంలో ముఖ్యమైన ఘటం తీస్తున్నానని అస్సలు అనుకోలేదు. కానీ ఒక్క డైలాగ్ ఒక్కొక్క సీను రాస్తుంటే నేను నేల మీద నడవడం లేదు, గాల్లో ఉన్నానని అనిపించింది" అని అన్నారు. మహేష్ బాబు మాట్లాడుతూ వారణాసి సినిమా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని మహేష్ బాబు తెలిపారు "ఈ సినిమా కోసం ఎంత కష్ట పాడాలో అంత కష్టపడతాను అందరూ గర్వపడేలా చేస్తాను ముఖ్యంగా రాజమౌళి ఇదే విడుదలైన తర్వాత దేశమంత గర్వంగా ఫీలవుతుంది" అని అన్నారు. పౌరాణికం చేయమని నాన్న అడుగుతుండేవారు ఆయన మాటలు ఎప్పుడు వినలేదు ఇప్పుడైనా నా మాటలు వింటుంటారు అని గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ లో మాట్లాడారు. సూపర్ స్టార్ కృష్ణ ఎంత ఇష్టమో మహేష్ బాబు కూడా అంతే ఇష్టమని కీరవాణి తెలిపారు "వారణాసి" మూవీ 2027 సమ్మర్ లో ప్రేక్షకులు ముందుకు రానందని ప్రకటించారు.

## హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియం వద్ద కాలిబూడిదైన ఎలక్ట్రిక్ కారు

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 16:**
హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం సమీపంలో ఆదివారం మధ్యాహ్నం ఓ ఎలక్ట్రిక్ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి కలకలం సృష్టించాయి. ఈ అగ్నిప్రమాదంలో కారు పూర్తిగా కాలి బూడిదైంది. మంటల తీవ్రతకు సమీపంలో పార్క్ చేసి ఉన్న మరో కారు కూడా పాక్షికంగా దెబ్బతింది. వివరాల్లోకి వెళితే, నారాయణగూడ పరిధిలోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద పార్క్ చేసి ఉన్న ఓ ఎలక్ట్రిక్ కారు నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు వ్యాపించాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, సుమారు అరగంట పాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటన కారణంగా ఆ ప్రాంతంలో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. గాంధీనగర్, దోమలగూడ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ప్రమాద సమయంలో వాహనంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని, సాంకేతిక లోపం ఏమైనా ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఓ సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. ఫోరెన్సిక్ బృందం ఆధారాలు సేకరించిన తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న తరుణంలో ఇలాంటి ఘటనలు వాహనదారుల్లో భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయి.

## ఘనంగా వెంకటాపురం శ్రీ లలితా పరమేశ్వరీ ఆలయంలో చండీ యాగం, లక్షదీపోత్సవం, తులాభారం.

**తూప్రాన్, వెలుతురు నవంబర్, 16:**
తూప్రాన్ పురపాలక పరిధిలోని వెంకటాపురం (పిటి) గ్రామంలోనీ శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో ఆదివారం రోజు లక్షదీపోత్సవం భక్తి శ్రద్ధల నడుమ జైకొట్టింది. ఆలయ వ్యవస్థాపకులు, దేవీ ఉపాసకులు బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రాంతం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారి మహాపూజ, చండీయాగం, మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారి కృపాకటాక్షంతో జన్మించిన చిన్నారులకు తులాభారం నిర్వహించగా, సహస్ర లింగార్చన, లక్ష బిల్వార్చన భక్తి వాతావరణంలో కొనసాగింది. సాయంత్రం సంధ్యా వేళలో ఆకాశదీపం వెలిగించడంతో ఆలయ ప్రాంగణం ప్రకాశవంతమైంది. అనంతరం భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న లక్షదీపోత్సవం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మొత్తం కార్యక్రమం పూర్ణ భక్తి పర?శంలో ముగిసింది. దేవాలయ ఆహ్వానము తో అశేష





భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల లో పాల్గొన్నారు. శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయం – వెంకటాపురం లో లక్ష దీపోత్సవ మహోత్సవం శ్రీ అమ్మవారి అనుగ్రహంతో విజయంగా నిర్వహించబడినవి. దేవీ ఉపాసకులు శ్రీ బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ గారి ఆధ్వర్యంలో ఈ రోజున జరిగిన లక్షదీపోత్సవ మహోత్సవాలలో పాల్గొన్న ప్రతి భక్తునికీ ఆలయ వర్గం మనః పూర్వక ధన్యవాదాలు తెలుపుచున్నది. కార్యక్రమ ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి: ఉదయం శ్రీ అమ్మవారి మహాపూజ, పావనమైన చండీయాగం, మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం, అమ్మవారి కృపతో జన్మించిన చిన్నారులకు తులాభారం, సహస్ర లింగార్చన,లక్ష బిల్వార్చన, సాయంత్రం పుణ్యసంధ్య వేళలో ఆకాశదీపం ధ్వజ స్తంభం పైకి లాగి వెలిగించిన అనంతరం వేలాది దీపాల వెలుగులతో లక్ష దీపోత్సవం వెలుగులో దేదీప్యమానంగా విరాజిల్లింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.?? భక్తుల ఆదరణ, అమ్మవారి అనుగ్రహం ఈ మహోత్సవాన్ని అత్యంత విజయవంతంగా నిలిపాయి. శ్రీలలితా పరమేశ్వరీ దేవి శరణం! అంటూ భక్తులు నినదించారు.

# మీడియా మిత్రులందరికీ నేషనల్ ప్రెస్ డే శుభాకాంక్షలు

- ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు జర్నలిస్ట్ లు
- ఈ AI యుగంలో మంచి చెడును వివరించి మంచిని ప్రజలకు చేరవేయడంలో మీ బాధ్యత ఎంతో కీలకం
- నిత్యం బిజీ షెడ్యూల్ తో పనిచేసే జర్నలిస్టులు ఫ్యామిలీతో గడిపే సమయం తక్కువ
- ఇవాళ మీ కుటుంబాలతో ఇక్కడ చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉన్నది
- ఇంత చక్కటి ప్రోగ్రాం ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి వారి పాలక వర్గ సభ్యులకు అభినందనలు
- జర్నలిస్ట్ సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మా ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నది
- ప్రెస్ క్లబ్ అభివృద్ధి, ప్రెస్ క్లబ్ శాశ్వతంగా క్లబ్ ఆధీనంలో ఉండేలా మీరు చేసిన విజ్ఞప్తిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా
- నూతనంగా ఎన్నికైన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ పాలక వర్గానికి శుభాకాంక్షలు క్లబ్ ను మరింత అభివృద్ధి చేస్తూ మంచి ఆహ్లాదకర వాతావరణంలో ఉండేలా చూడాలని నా సూచన
- ప్రెస్ క్లబ్ ఫ్యామిలీ గెట్ టు గెదర్ ప్రోగ్రాంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి





**రంగారెడ్డి జిల్లా వెలుతురు నవంబర్ 16:**
హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శంకర్ పల్లి ఎక్స్ పీరియం ఎకో పార్క్ లో ఏర్పాటు చేసిన జర్నలిస్టు కుటుంబాల గెట్ టు గెదర్ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎక్స్ పీరియం ఎకో పార్క్ నిర్వహిస్తున్న రాందేవ్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి పలువురు సభ్యులతో కలసి ఎకో పార్క్ కలియతిరిగారు. పార్క్ నిర్వాకులు రామ్ దేవ్ ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఎకో పార్క్ కు వచ్చే రోడ్డు గురించి మంత్రి దృష్టికీ తీసుకురాగానే..అక్కడికక్కడే హిమాయత్ నగర్ నుండి ఎనకపల్లి వరకు సుమారు 20కి.మీ రోడ్డు 11 కోట్లతో నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆర్ అండ్ బి అధికారులకు సంబంధించిన ఆదేశాలు జారీచేశారు. టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ విషయం తన దృష్టికి తీసుకువచ్చారని,వారాంతాల్లో ఈ ప్రాంతానికి రద్దీ ఎక్కువ ఉంటుందని,టూరిజాన్ని పెంపొందించాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రోడ్డు మంజూరు చేశామన్నారు. అనంతరం జర్నలిస్ట్ కుటుంబాలతో కలిసి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మధ్యాహ్నం భోజనం చేశారు. సుమారు 3గంటలకు పైగా కుటుంబ సభ్యుని వలే వారితో సరదాగా కలిపారు. పలువురు చిన్నారులు, జర్నలిస్టులు మంత్రితో సెల్ఫీలు తీసుకునేందుకు ఆసక్తి కనబరిచారు. మంత్రి ఓపిగ్గా అందరితో ఫొటోలు దిగుతూ చిన్నారులకు ఆటోగ్రాఫ్ ఇస్తూ.. వారితో సరదాగా ముచ్చటిస్తూ..ఆశీర్వదిస్తూ..వారిలో ఉత్సాహాన్ని నింపారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవార్డులు కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు అందజేశారు. నూతన ప్రెస్ క్లబ్ పాలక వర్గాన్ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విమలక్క,నల్గొండ గద్దర్,సింగర్ మంగ్లీ మాటలు,పాటలు జర్నలిస్ట్ కుటుంబ సభ్యులని అలరించాయి. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గురించి సింగర్ మంగ్లీ,నల్గొండ గద్దర్ పాడిన పాటలకు చప్పట్లతో సభా ప్రాంగణం ఆహ్లాదకరంగా మారింది. ఈ సందర్భంగా మంత్రినీ ప్రెస్ క్లబ్ నూతన పాలక వర్గం శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. మంత్రిని ప్రోగ్రాంకు రావాలని ఆహ్వానిస్తే మీ కుటుంబ సభ్యులతో గడిపే సమయం కాబట్టి భోజనాలు నేను చూసుకుంటా అని వెంటనే ఏర్పాట్లు చేశారని వారు కొనియాడారు. మంత్రి జర్నలిస్టుల కోసం చేస్తున్న మంచిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈనాడు జర్నలిస్ట్ దత్తు మృతి పట్ల విచారం వ్యక్తం చేసి వారి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచారన్నారు. ఆయన చేసే మంచి ఎక్కువ.ప్రచారం తక్కువ అని కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ "మీడియా మిత్రులందరికీ నేషనల్ ప్రెస్ డే శుభాకాంక్షలు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు జర్నలిస్ట్ లు. ఈ AI యుగంలో మంచి చెడును వివరించి మంచిని ప్రజలకు చేరవేయడంలో మీ బాధ్యత ఎంతో కీలకమైంది. నిత్యం బిజీ షెడ్యూల్ తో పనిచేసే జర్నలిస్టులు ఫ్యామిలీతో గడిపే సమయం చాలా తక్కువ. రోజు హడావిడిగా వార్తల సేకరణకు వెళ్తుంటారు. రాజకీయ నాయకుల ప్రోగ్రాం, క్రైం వార్తలు,సమాజాన్ని మేలుకొల్పే వార్తలు లాంటి ఎన్నో విషయాలు ప్రజలకు చేరవేస్తారు. ఇక్కడ ఉన్న వారిలో చాలా మంది నాకు తెలిసిన వారే ఉన్నారు. ఇవాళ మీ కుటుంబాలతో ఇక్కడ చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉన్నది. ఇంత చక్కటి ప్రోగ్రాం ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి వారి పాలక వర్గ సభ్యులకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. జర్నలిస్ట్ సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మా ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. ప్రెస్ క్లబ్ అభివృద్ధి, ప్రెస్ క్లబ్ శాశ్వతంగా క్లబ్ ఆధీనంలో ఉండేలా మీరు చేసిన విజ్ఞప్తిని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తా. ఆర్ అండ్ బి శాఖ పరిధిలో ఉన్నది కాబట్టి నా వంతు కృషి చేస్తా. మీ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి నా సహకారం ఎప్పుడూ ఉంటుంది. నూతనంగా ఎన్నికైన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ పాలక వర్గానికి శుభాకాంక్షలు అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి నా చిన్ననాటి మిత్రుడు,మా కుటుంబ సభ్యుడు,ఆయన ఆద్వర్యంలో క్లబ్ ను మరింత అభివృద్ధి చేస్తూ..మంచి ఆహ్లాదకర వాతావరణంలో ఉండేలా చూడాలని సూచిస్తున్న." అని మంత్రి మాట్లాడారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. మంత్రి వారిని ప్రత్యేకంగా అభినందించి, గ్రూపు ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ గాయని అరుణోదయ విమలక్క, సింగర్ మంగ్లీ, నటుడు సాగర్, మంచు మనోజ్, నల్గొండ గద్దర్ తదితరులు పాల్గొన్నారు ఈ గెట్ టు గెదర్ లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,జనరల్ సెక్రటరీ వరకుప్పల రమేష్,వైస్ ప్రెసిడెంట్ రాజేష్ యాదవ్, అరుణ, కోశాధికారి రమేష్ వైట్ల,జాయింట్ సెక్రెటరీలు హరిప్రసాద్, బాపురావు, ఈసీ మెంబెర్స్, పాలక వర్గ సభ్యులు పలువురు జర్నలిస్టు కుటుంబాలు పాల్గొన్నాయి.









# రామోజీ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీతలు వీరే!

- హైదరాబాద్‌లో ఘనంగా రామోజీ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవం
- ముఖ్య అతిథిగా హాజరైన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్
- యూత్ ఐకాన్‌గా శ్రీకాంత్ బొల్లా, మహిళా సాధికారతలో పల్లవి ఘోష్‌కు అవార్డు
- విజేతలకు రూ. 5 లక్షల నగదు బహుమతి, పురస్కారం అందజేత

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 16:
వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచి, సమాజ హితం కోసం కృషి చేసిన ప్రముఖులను గౌరవించేందుకు ఉద్దేశించిన 'రామోజీ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుల' ప్రదానోత్సవం హైదరాబాద్‌లో ఆదివారం అట్టహాసంగా జరిగింది. రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు స్మారకార్థం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్ మోహన్ నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ వంటి రాజకీయ, న్యాయ దిగ్గజాలు హాజరై, విజేతలకు పురస్కారాలు అందజేశారు. అవార్డు గ్రహీతలకు రూ. 5 లక్షల నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేసి సత్కరించారు. సమాజ హితమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రతిభావంతులను గుర్తించడమే ఈ అవార్డుల ముఖ్యోద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

## అవార్డు గ్రహీతలు

అమలా రూయా: గ్రామీణాభివృద్ధి విభాగంలో అసాధారణ కృషి చేసినందుకు అవార్డు లభించింది. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రయోజనం చేకూర్చారు.

శ్రీకాంత్ బొల్లా: యూత్ ఐకాన్ కేటగిరీలో గుర్తింపు పొందారు. యువతకు ప్రేరణగా నిలిచి, విద్య, ఉపాధి రంగాల్లో కొత్త మార్గాలను సృష్టించారు.

మాధవీలత: సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో అద్భుత ప్రతిభ చూపి అవార్డు సాధించారు. ఆవిష్కరణల ద్వారా శాస్త్రీయ పరిజ్ఞానాన్ని ముందుకు నడిపించారు.

ఆకాశ్ టాండన్: మానవసేవా రంగంలో అమానత్వంగా కృషి చేసినందుకు గౌరవం లభించింది. అసహాయులకు, అనాథలకు అందించిన సేవలు అపూర్వమైనవి.

ప్రసన్న శ్రీ: కళ-సంస్కృతి క్షేత్రంలో సృజనాత్మకతకు అవార్డు. భారతీయ సంస్కృతి, కళలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేశారు.

జైదీప్ హార్దికర్: జర్నలిజం రంగంలో సత్యసంధత, నిర్మలతతో పనిచేసినందుకు గుర్తింపు. సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చారు.

పల్లవి ఘోష్: మహిళా సాధికారత కేటగిరీలో అవార్డు. మహిళల హక్కులు, సాధికారత కోసం చేసిన కృషి ప్రశంసనీయమైనది.

రామోజీరావు ఒక స్ఫూర్తి ప్రదాత: ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రశంసలు

రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకుడు రామోజీరావు ఒక కుగ్రామం నుంచి వచ్చి అసాధారణ విజయాలు సాధించిన స్ఫూర్తి ప్రదాత అని భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ కొనియాడారు. రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన 'రామోజీ ఎక్సలెన్స్ జాతీయ అవార్డులు 2025' ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ మాట్లాడుతూ, "రామోజీరావు తన సిబ్బందిలో బృంద స్ఫూర్తిని నింపేవారు. తన ఆలోచనలను సంస్థలుగా, వాస్తవాలుగా మార్చిన అసాధారణ వ్యక్తి. దేశంలో ఎక్కడైనా విపత్తు సంభవించినా తక్షణమే స్పందించి, ప్రజలను సైతం భాగస్వాములుగా చేస్తూ సహాయం అందించడం ఆయన ప్రత్యేకత" అని గుర్తుచేశారు. రామోజీరావు సేవలను కొనియాడుతూ, "సమాజానికి స్ఫూర్తిగా నిలబడటమే ఒక గొప్ప విజయం. రామోజీ ఫిల్మ్ సిటీని ఒక స్క్రిప్ట్ రాస్తే, 'ఫస్ట్ ప్రింట్'తోనే సినిమా విడుదల చేసేలా తీర్చిదిద్దారు" అని అన్నారు. రామోజీరావు 89వ జయంతి సందర్భంగా ఈ అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.